పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

ప్రధాన కార్యాలయము,
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ గుంటూరు,,

సర్క్యులర్ నెంబర్ :477 /మెప్మా/సామాజిక భద్రత-PMJJBY/చంద్రన్న బీమా201/7 తేది: .11.2017

విషయం-: మెప్మా -సామాజిక భద్రతా విభాగం -PMJJBY"—చంద్రన్న బీమా— "ఎ.డి.యం.సి / టి.ఈ (ఎస్.ఎస్) మరియు భీమామిత్రాల విధులు - బాధ్యతలు— మార్గదర్శకాలు — జారీచేయుట —గురించి.

*****

## ఎ.డి.యం.సి / టి.ఈ (ఎస్.ఎస్) మరియు భీమామిత్రాల విధులు - బాధ్యతలు :

## భీమామిత్రాల ఎంపిక :

ప్రతి 20000 - 25000 పాలసిలకు ఒక భీమామిత్రాను ఎంపిక చేయాలి. ప్రస్తుతం పని చేస్తున్న భీమామిత్రాలను గ్రేడింగ్ చేసి performance బాగాలేని మరియు పిర్యాదులు ఎక్కువ ఉన్న భీమామిత్రాలని తొలగించాలి. ఈ ఎంపిక ప్రక్రియ లో 1:3 పద్దతిలో ఎంపిక చేసి టి.యల్.యఫ్ తీర్మానం ద్వారా జిల్లా సమాఖ్యకు పంపించవలెను. ఈ ప్రక్రియ 10.11.2017 లోపుగా పూర్తి చేయాలి. ఒకవేళ భీమామిత్రా పనితిరు బాగోలేదు అని తీసివేసిన లేక భీమామిత్రా మానివేసినప్పుడు వెంటనే ఆ భాద్యతలు తీసుకునేందుకు తప్పనిసరిగా ప్రతి మునిసిపాలిటి లోను ఇద్దరి సభ్యుల జాబితా అందుబాటులో ఉంచుకోవాలి.

## భీమామిత్రల బాధ్యతలు :

- పాలసిదారులు ఎవరైనా మరణించినప్పుడు కాల్ సెంటర్ కు సమాచారం ఒక గంట లో అందే విదంగా వార్డ్ / స్లమ్ లలో అవగాహన కల్పించాలి.
- కాల్ సెంటర్ నుండి సమాచారం వచ్చిన 5 గంటలలోపు నామినీ కి తక్షణ సహాయం అందించి ట్యాబు ద్వారా వివరాలను అప్లోడ్ చేయాలి.
- మరణించిన 7 రోజుల లోపుగా డాకుమెంట్స్ అన్ని అప్లోడ్ చేయాలి.
- చనిపోయిన పాలసిదారుని కుటుంబాన్ని పెద్ద కర్మ రోజున సందర్శించి సంతాప సభ నిర్వహించాలి.

- ప్రతినెల ఒకటి చొప్పున case study ని సేకరించి సంబందిత జిల్లా పథక సంచాలకుల కార్యాలయానికి అందించాలి.

## ఎ.డి.యం.సి / టి.ఈ (ఎస్.ఎస్) బాధ్యతలు :

**1.** ప్రతి సోమవారం మరియు గురువారం సంబందిత జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ లో **10 AM - 6 PM** వరుకు ఉండి మునిసిపాలిటీలకు సంబందించిన పెండింగ్ అంశాల వివరాలను సేకరించి వాటి పరిష్కారం కొరకు తగు చర్యలు తిసుకొవాలి.

## కాల్ సెంటర్ నుండి సేకరించ వలసిన అంశాలు మరియు చర్యలు:

- లేటు గా నమోదైన క్లైములకు సంబంధించి కాల్ సెంటర్ నుండి వివరాలు సేకరించి సంబందిత టి.ఎం.సి/సి.ఓ ల నుండి వివరణ తీసుకోవాలి మరియు ఇకపై లేటు గా నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలి.
- బీమా మిత్రలు రు.5,000/- తక్షణ సహాయము క్లైయిమ్ నమోదైన 5 గంటల లోపే చెల్లించని వాటికి కారణాలు సేకరించి పథక సంచాలకులు, మెప్మా వారికి అందించాలి. సరైన కారణాలు లేనిచో సిబ్బంది పై చర్యలు తీసుకొనే విధంగా పథక సందాలకులు, మెప్మా వారికి రిపోర్ట్ చేయాలి.
- క్లైయిమ్ డాకుమెంట్స్ 7 రోజుల లోపు అప్లోడ్ కాని వాటి వివరాలు సేకరించి సంబందిత మున్సిపాలిటీ/ కార్పొరేషన్/ హాస్పిటల్స్ మరియు పోలీస్ డిపార్టుమెంటు వారిని సంప్రదించి త్వరిత గతిన క్లైయిమ్ అప్లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి మరియు పథక సంచాలకులు, మెప్మా వారికి రిపోర్ట్ చేయాలి.
- క్లైయిమ్ కు సంబంధించి నామినీ ఖాతాలు అన్ని అప్డేట్ చేయించాలి. కాని వాటి వివరాలు సేకరించి సంబందిత బీమా మిత్ర ద్వారా అప్లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.
- మంజూరు అయిన క్లైయిమ్ మొత్తాలు నామినీ ఖాతాకు జమ అయినవో లేదో రిపోర్ట్ సేకరించి జమ కాని వాటికి ఎప్పటికప్పుడు ఇ.ఎఫ్.ఎం.ఎస్. గ్రీవేన్సులు రైజ్ చేయాలి, క్లైయిమ్ మొత్తము నామినీ ఖాతాకు జమ అయ్యేంత వరకు కాల్ సెంటర్ మరియు ప్రోగ్మేంట్ వారితో సంప్రదిస్తూ వుండాలి.
- పాత స్కీముల క్లైముల కు సంబంధించి పెండింగ్ వివరాలు సేకరించి సంబందిత బిమమిత్రలు మరియు టి.ఎం.సి ల ద్వారా వాటిని పరిష్క రించే విదంగా చూడాలి.

- సామాజిక భద్రతా కార్య క్రమాలకు సంబందించిన రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసి పథక సంచాలకులు, మెప్మా వారికి రిపోర్ట్ చేయాలి.

## 2. మున్సిపాలిటీ / స్లమ్ / వార్డ్ లు సందర్శించినపుడు చేయవలసిన పనులు:

- 5 నుండి 7 మున్సిపాలిటీ లు వున్న జిల్లాలలో ప్రతి మున్సిపాలిటీ ని కనీసము 2-3 సార్లు సందర్శించాలి.
- 7 కన్నా ఎక్కువ మున్సిపాలిటీ లు వున్నా జిల్లాలలో ప్రతి మున్సిపాలిటీ ని కనీసము 2 సార్లు సందర్శించాలి.
- మున్సిపాలిటీ కి ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు క్రమ సంఖ్య 1 లో తెలిపిన అన్ని కార్య క్రమాలు పూర్తి చేసి సంబదిత రికార్డు లను పరిశీలించాలి మరియు నెలలో ఒకసారి అందరు సి.ఓ మరియు ఆర్.పి లతో పైన తెలిపిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించాలి.
- మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు క్లెయిమ్ కు సంబందించిన కుటుంబాలను సందర్శించాలి. ప్రతి నెలలో కనీసము సందర్శించిన క్లెయిమ్ కుటుంబాలకు సంబంధించి 3 కేసు స్టడీ లు మరియు రిపోర్ట్ లు మెప్మా ప్రధాన కార్యాలయము వారికి అందించాలి.
- ప్రతి SHGSHG సభ్యురాలి మొబైల్ లో కాల్ సెంటర్ నెంబర్ ను ఫీడ్ చేయాలి.
- స్లం లో పాలసీ దారు చని పోయిన వారి వివరాలు చనిపోయిన వెంటనే కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా తెలియ జేయమని చెప్పాలి.
- సామాజిక భద్రత కార్య క్రమాల పై వీరికి అవగాహన కల్పించాలి.
- AABY మరియు ABH కు సంబంధించి యల్.ఐ.సి లో settel అయ్యి బ్యాంకు అకౌంట్ వలన పెండింగ్ ఉన్న క్లెయిమ్స్ నామినీ ఖాతాలు అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

## 3. రిపోర్ట్ లు:

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | మున్సిపాలిటీ పేరు | సందర్శించిన తేది | గత నెలలో వచ్చిన క్లైములు | అందులో లేటు గా నమోదైనవి | రూ.5000/- చెల్లింపు చేయనివి | 7 రోజుల లపు అప్లోడ్ చేయనివి | 7 రోజులలోపు అప్లోడ్ చేసినా 30 రోజుల లోపు మంజూరు కానివి. | రిమార్కు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | | | | |
| 2 | | | | | | | | | |
| 3 | | | | | | | | | |
| 4 | | | | | | | | | |

- ప్రతి క్లైము నకు సంబంధించిన వివరాలు కారణములతో సహా జత పరిచి పథక సంచాలకులు, మెప్మా మరియు మెప్మా ప్రధాన కార్యాలయమునకు అందించాలి.

5. ప్రతి నెల మొదటి వారములో ఎ.డి.యం.సి / టి.ఈ (ఎస్.ఎస్) ముందస్తు టూర్ ప్రోగ్రాం ను మెప్మా, ప్రధాన కార్యాలయము వారికి పంపించాలి.

6. సామాజిక భద్రతా మరియు హెల్త్ & న్యుట్రీసన్ సబ్ కమిటీ ని సంబందిత మున్సిపాలిటీ టి.ఎం.సి/సి.ఎం.ఎం. వారి సహకారముతో ఒక నెల లోపు గా ఏర్పాటు చేయాలి.

7. ప్రతి నెల బీమా మిత్రల పనితీరు ను మదింపు చేసి భాగా పనిచేసిన ఒక బీమా మిత్రకు జిల్లా స్థాయిలో పథక సంచాలకులు, మెప్మా వారి చేతుల మీదుగా రివార్డ్ లేదా గిఫ్ట్ (రు.1000/- కు మించకుండా) అందించాలి.

8. సంవత్సరము నకు ఒకసారి ప్రతి జిల్లా నుండి ఒక బిమమిత్ర ను ఎంపిక చేసి మిషన్ డైరెక్టర్, మెప్మా వారి చేతుల మీదుగా రివార్డ్ లేదా గిఫ్ట్ అందించ బడుతుంది.

శిక్షణలు:

| శిక్షణ వివరాలు | రాష్ట్ర స్థాయిలో | జిల్లా స్థాయిలో | మున్సిపాలిటీ స్థాయిలో | స్లం స్థాయిలో | బాధ్యులు |
|---|---|---|---|---|---|
| బీమా మిత్రల శిక్షణలు | రీజినల్ లెవెల్ ప్రతి 3 నెలలకు ఒకసారి | | | | మెప్మా మరియు సెర్ప్ టీం |
| టి.ఏం.సి,టి.ఇ మరియు బీమా మిత్ర లకు | | నెలవారీ శిక్షణ / రివ్యూ సామాజిక భద్రత పై | | | పి.డి మెప్మా ఎ.డి.యం.సి / టి.ఈ (ఎస్.ఎస్) |
| సి.ఓ, ఆర్.పి మరియు బీమా మిత్ర లకు | | | నెలవారీ శిక్షణ / రివ్యూ సామాజిక భద్రత పై | | సి.ఎం.ఎం/ టి.ఎం.సి |
| ఎస్.యల్.యఫ్ సబ్ కమిటీ లకు | | | ప్రతి మూడు నెలలకు ఒకసారి సామాజిక భద్రత పై | | ఎ.డి.యం.సి / టి.ఈ (ఎస్.ఎస్)/ సి.ఎం.ఎం/ టి.ఎం.సి |

మిషన్ డైరెక్టర్,మెప్మా ,
1.11.2017

పథక సంచాలకులు ,మెప్మా— . వెలుగు అందరికి

Incharge(SS)
1/11/17

ప్రతి సి.ఇ.ఓ ,.సెర్ప్ వారికి తగు సమాచారము నిమిత్తము

ప్రతి మునిసిపల్ కమీషనర్ వారికి